క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లప హాడ్ గ్రామానికి చెందిన ఓగోటి లింగయ్య కూతురు దివ్య ఉన్నత చదువుల కోసం ఆర్థికం గా ఇబ్బందులు పడుతోంది. స్థానికులు ఈ విషయాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. గురువారం దివ్యకు రూ.20వేల ఆర్థికసాయాన్ని హైదరాబాద్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓగోటి లింగయ్య, ఆయన సతీమణి వసంత, వద్దిగళ్ల బన్ని పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

మద్దిరాల : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. గురువారం రెడ్డిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలను ఎలా చెప్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాయకుడు జానయ్యకు డాక్టరేట్


డాక్టరేట్ అందుకుంటున్న జానయ్య

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన కవి, గాయకుడు ఆరెంపుల జానయ్యకు హైదరాబాద్ ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ నెల 20న హైదరాబాద్‌లోనీ అల్లైడ్ ఆర్టిస్టు ఆరిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సాహిత్యవేత్తలు, మా అసోసియేషన్ చైర్మన్, ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా డాక్టరేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్, డాక్టర్ విల్సన్, డాక్టర్ చింతకుంట మాణిక్ రావు, ఫిలిం హీరో, మా ఈసీ మెంబర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఫిల్మ్ డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్, సింగర్స్, సాహిత్యవేతలు, ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి నుంచి డేటా ఎంట్రీ

సూర్యాపేట : సమగ్ర కుటుంబ సర్వే ముగింపు దశకు చేరుకుందని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలో మాట్లాడారు. నేటినుంచి డేటా ఎంట్రీ చేయటం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇంకా వివరాలు నమోదు చేసుకోని వారు మీ వార్డు అధికారికి వివరాలు తెలపాలని, వెంటనే ఎన్యుమరేషన్ చేయించుకోవాలని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కౌంటర్‌లో సంప్రదించి ఎన్యుమరేషన్ చేయించుకోవచ్చని సూచించారు.

సామూహిక అక్షరాభ్యాసం


చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తుందని అన్నారు. చిన్నారులకు విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

హిందూ చైతన్య రథయాత్ర

పెన్‌పహాడ్ : ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న హిందూ చైతన్య రథయాత్ర గురువారం పెన్‌పహాడ్ మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం దూపహాడ్, లింగాల, మాచారం గ్రామాల్లో వీధి వీధిన రథ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌రావు, రంగినేని లక్ష్మీకాంతరావు, వనమ్మ, దేవేందర్, రంగినేని భారతి, సాయిప్రసాద్, ఊర్మిళ, ప్రభావతి, నిర్మల పాల్గొన్నారు.


రథయాత్ర చేపడుతున్న స్థానికులు

నిరుపయోగంగా కంపోస్టు షెడ్లు

- తడి, పొడి చెత్తను వేరుచేయడంలో ఇబ్బందులు
- పలు గ్రామాల్లో అమలుకు నోచుకోని సేంద్రియ ఎరువు తయారీ


నిరుపయోగంగా ఉన్న బద్యాతండా కంపోస్టు షెడ్


పాశ్యానాయక్ తండాలో..

చివ్వెంల : గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. చివ్వెంల మండల పరిధిలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీకి లక్షల రూపాయలు ఖర్చు చేసి కంపోస్టు షెడ్లు నిర్మించారు. కానీ ప్రస్తుతం చాలావరకు గ్రామాల్లో వీటి నిర్వహణను వదిలేశారు.

తడి, పొడి చెత్త వేరుచేయడంలో విఫలం..

కంపోస్టు షెడ్లలో తడి, పొడి చెత్తను వేరు చేయడం కోసం విడి విడిగా గోడలు కట్టారు. ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, పేపర్లు, అట్టముక్కలు, కరెంట్ వస్తువులు, పాత దుస్తులు, ఇలా వస్తువులను వేరు చేసేందుకు తగిన విధంగా ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ప్రజలు కూడా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించేందుకు వీలుగా నీలి, ఆకుపచ్చ రంగుల బుట్టలను పంపిణీ చేశారు. కానీ ప్రజలకు అవగాహన లేకపోవడంతో తడి, పొడి చెత్తను వేరు చేయడంలేదు. దీంతో కంపోస్టు షెడ్లలో సేంద్రియ ఎరువు తయారీపై పంచాయతీ కార్మికులు దృష్టి పెట్టలేకపోతున్నారని పలువురు తెలుపుతున్నారు.

పట్టింపు కరువు..

తడి చెత్తను విడిగా సేకరిస్తే షెడ్ల తొట్టిలో వేసి సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు. ప్రతి గ్రామ పంచాయతీలో గతంలో వానపాములు కొనుగోలు చేసేవారు. షెడ్లలో 40 నుంచి 60 రోజుల్లో ఎరువు తయారయ్యేది. ప్రారంభంలో సేంద్రియ ఎరువు తయారీ పనులు బాగానే జరిగినా.. ప్రస్తుతం పట్టింపు లేకుండా పోయింది.

సేంద్రియ ఎరువుతో మేలు..

సేంద్రియ ఎరువుకు 50 కిలోల బస్తాకు రూ.650 వరకు ధర ఉంది. అదే గ్రామంలో తయారు చేస్తే రైతులకు బస్తా ఎరువు కేవలం రూ.200లకే అందుతుంది. దీంతో రైతులకు మేలు కలుగుతుంది. సేంద్రియ ఎరువులు తయారీ చేయడం వల్ల గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయం లభిస్తుంది.

పూర్తిస్థాయిలో అమలు చేస్తాం

తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఇప్పటికే పలుమార్లు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాం. కొన్ని పంచాయతీల్లో తడి, పొడి చెత్త సేకరణ బాగానే అమలు అవుతోంది. తడి చెత్తను వానపాముతో కంపోస్టు షెడ్లలో వేసి సేంద్రియ ఎరువు తయారు చేస్తున్నాం. మరోసారి అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తాం. తడి, పొడి చెత్త సేకరణ, సేంద్రియ ఎరువు తయారీ పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– సీహెచ్. సంతోష్‌కుమార్, ఎంపీడీఓ, చివ్వెంల

ఐఏఎల్ మహాసభలను జయప్రదం చేయాలి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : వరంగల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 30, డిసెంబర్ 1న జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్, కార్యదర్శి తోగటి మురళి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. న్యాయవాదుల సమస్యలపై నిర్వహించే ఈ సభకు న్యాయవాదులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాతి సవిందర్ కుమార్, తాళ్లపల్లి సత్యనారాయణ, దపుకు మల్లయ్య, భిక్షమయ్య గౌడ్, వివిరావు, వేణుగోపాల్‌రావు, ఏడిండ్ల అశోక్, పోలోజు మధు, సుంకరి రవి, పెండెం వాణి, కంచర్ల సతీష్‌కుమార్, యరగాని వెంకటేశ్వర్లు, రాధక్రిష్ణ, వీరేష్ నాయక్, అనంతుల సందీప్, డాకా శ్రీనివాస్ నాయుడు, డి.కిశోర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భానుపురి : సూర్యాపేట ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. గురువారం ఈ మేరకు డిపో కమిటీ ఆధ్వర్యంలో మేనేజర్ సురేందర్‌కు వినతిపత్రం అందించారు. తాటికల్ రూట్‌లో ట్రీమ్ సర్వీస్ నడపడంతో డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని సర్వీస్‌లకు రెస్ట్ టైం ఎక్కువగా ఇవ్వడంతో 14 గంటల పాటు ఓటీ డ్యూటీలను చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి లక్ష్మయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎస్) : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జన, రాజ్యాంగ పరిరక్షణ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జ్ ఎర్రమల రాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్గీకరణ చట్ట వ్యతిరేకమైనదని, మాలలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఇన్‌చార్జ్ కట్ల మురళి, గంపల నారాయణ, గంపల కరుణాకర్, దాసరి శ్రీనివాస్, పురం జాన్, గరిగంటి ప్రకాష్, పురం సైదులు, గంపల జ్యోతి, గోలి రాఘవులు, గరిగంటి రజిత, పురం సంధ్య, గంపల సౌందర్య, నగేష్, వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం పెంచాలని ఆర్డీఓకు వినతి


ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుంచి వెళ్తున్న చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్–3 కాల్వ తవ్వకంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని తొండ గ్రామానికి చెందిన రైతులు గురువారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. 2018లో ప్రభుత్వం భూ సేకరణ కోసం రూ.9 లక్షలు ఇస్తామని చెప్పిందని, ప్రస్తుతం భూముల ధరలు పెరిగాయని తెలిపారు. మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వేణుమాధవరావు మాట్లాడారు. రైతులు చెప్పిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్, రైతులు గూటం సోమనర్సయ్య, సోమిరెడ్డి, బి.వెంకన్న, వేల్పుల నర్సయ్య, లింగమల్లు, కుమార్, గంగయ్య, మల్లేష్, లక్ష్మి, సుధీర్‌రావు, సోమసుందర్‌రావు, పుల్లయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


వేడుకల్లో పాల్గొన్న పీఠాధిపతులు, తదితరులు

అర్వపల్లి : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ మీలా మహదేవ్ అన్నారు. తిమ్మాపురం శివారులోని సూర్యక్షేత్రం ఆవరణలో గురువారం శ్రీరామకోటి తృతీయ వార్షికోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వార్షికోత్సవానికి పీఠాధిపతులు అసంఘానందస్వామి, పరమాత్మానందగిరిస్వామి హాజరై ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రవచనాలు ఇచ్చారు. వార్షికోత్సవం సందర్భంగా రాములవారి పాదాలకు అభిషేకం జరిపారు. కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. పారాయణం, హనుమాన్‌చాలీసా, భజనలు వేసి రామకోటి స్థూపంలో రామకోటి లిఖిత పుస్తకాలను భక్తులచే నిక్షిప్తం చేయించారు. ఈ కార్యక్రమంలో భక్తరత్న గుండా శ్రీనివాసులు, సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, నిర్వాహకులు, శ్రీనివాస భక్తబృందం పాల్గొన్నారు.

సమగ్ర సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

తిరుమలగిరి : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సర్వే డేటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

91 శాతం ఇంటింటి సర్వే పూర్తి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో సమగ్ర కుటుంబ సర్వే 91శాతం పూర్తయినట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. పలు గ్రామాల్లో గురువారం సర్వేను పరిశీలించారు. మండలంలో 9,828 ఇళ్లు ఉండగా ఇప్పటి వరకు 8,942 ఇళ్ల సర్వే పూర్తయినట్లు తెలి పారు. శుక్రవారం నుంచి సర్వే వివరాల ఆన్‌లైన్ మొదలవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ఓ సైదిరెడ్డి, గిర్దా

ఘనంగా ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవం


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మత్స్య కార్మికులు

అర్వపల్లి : ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని పర్సాయపల్లి మత్స్య కార్మిక సంఘం చైర్మన్ అంకిరెడ్డి లింగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామంలో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు. వచ్చే బడ్జెట్‌లో మత్స్య కార్మికులకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి చిన్నరాములు, నర్సయ్య, లింగయ్య, వీరస్వామి, శ్రీను, వెంకన్న, పెద్దసైదులు వీరయ్య, అంజయ్య, అరిగె నరేందర్, రాజు, రమేష్, సురేష్, శంకర్, వెంకన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాతా


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వ పథకాలపై గురువారం మండల కేంద్రంతో పాటు కందగట్ల, నెమ్మికల్ గ్రామాల్లో కళాజాతా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ వేముల శ్రవణ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత విద్యుత్ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పల్లెల రాములు, గంట భిక్షపతి, పల్లెల లక్ష్మణ్, కుందుమల్ల నాగలక్ష్మి, ఒంటిపాక ప్రియాంక, నెమా స్రవంతి, మేడి ప్రియదర్శిని, ఇందిర, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ పథకాలపై గురువారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ప్రజా కళా యాత్ర బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగ అవకాశాలపై కళాకారులు ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి భీమ్‌సింగ్, రాములు, పరశురాములు, గ్రామ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, టీమ్ లీడర్లు పాలకుర్తి శ్రీకాంత్, సాయి, నాగరాజు, శంకర్, ఉపేందర్, వేణు, మంజుల, శిరీష పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు చెకుముకి పోటీలు


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు


తిరుమలగిరిలో..


ఆత్మకూరులో..


తుంగతుర్తిలో..


పెన్‌పహాడ్‌లో..

సూర్యాపేటటౌన్ : సృజనాత్మకతతో విజ్ఞానాభివృద్ధి సాధ్యమవుతుందని సుధాకర్ పీవీసీ ఇండస్ట్రీస్ అధినేత మీలా మహదేవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణ, మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం జిల్లా కేంద్రంలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. సైన్స్ సంబరాల్లో ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం 150 మంది పాల్గొన్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్షుడు గొల్లమూడి రమేష్‌బాబు తెలిపారు. జిల్లా స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్, గుండా రమేష్, వి.దయానంద్, నారాయణరెడ్డి, వనమాల వెంకటేశ్వర్లు, తల్లాడ రామచంద్రయ్య, ఆమంచి అచ్యుత శర్మ, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

తిరుమలగిరి : చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ పాఠశాల నుంచి జెడ్పీహెచ్ఎస్ వెలిశాల, రెసిడెన్షియల్ పాఠశాల నుంచి అనంతారం మోడల్ స్కూల్, ప్రైవేట్ పాఠశాలల నుంచి మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు జిల్లేపల్లి జానయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామర శ్రీనివాసులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరులో గురువారం నిర్వహించిన చెకుముకి పోటీలలో మండల కేంద్రానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఎంఈఓ ధారాసింగ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చందన, మేఘన, హర్షలను అభినందించి ప్రతిభ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తిరుమలేష్, సంతోష్ బాబు, శ్రీధర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : సైన్స్ సంబరాలు–2024లో భాగంగా అర్వపల్లిలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. అలాగే సైన్స్ సంబరాల పోస్టర్లను ఎంఈఓ బి.బాలునాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉప్పు మధుకర్, నోముల వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు వర్దెల్లి కృష్ణయ్య, కొండా వెంకన్న, యు.వెంకటేశ్వర్లు, వైవీ.రావు, ఎబెల్‌శౌ, సూర్య, శైలజ పాల్గొన్నారు.

తుంగతుర్తి : విద్యార్థులకు చెకుముకి వంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడుతాయని ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ ఎడ్ల గోపయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతనకల్ : విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్టుల ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించవచ్చని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలకు ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్‌పీఎస్టీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి రామలింగారెడ్డి ఆర్థిక సహకారంతో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ మండల ఇన్‌చార్జ్ రాజన్న, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఇరుగు సోమయ్య, ఉపాధ్యాయులు షాబుద్దీన్, నలమాస శ్రీనివాస్, రాములు, ఝాన్సీ, మహబూబ, మాధవి, ఉమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చునని మండల విద్యాధికారి నకిరేకంటి రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీలకు హాజరై మాట్లాడారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎండీ.షరీఫ్ ఉనిషా బేగం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, భిక్షం, శ్రీను, ప్రభాకర్, సిరీషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాల : గోరెంట్ల పాఠశాలలో..


నూతనకల్‌లో..


అర్వపల్లిలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

ఆసరా పింఛన్ పెంచాలి

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆసరా పింఛన్‌లను వెంటనే పెంచాలని పూలే–అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. పింఛన్లను పెంచడంతోపాటు అర్హులైన వారందరికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఆయన వెంట సమితి నాయకులు ఉన్నారు.

నిత్య జీవితంలో సైన్స్‌కు ఎంతో ప్రాధాన్యం

తుంగతుర్తి : నిత్య జీవితంలో సైన్స్ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. మానవ శరీర భాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉషా, అగస్త్య ఫౌండేషన్ సభ్యులు రమేష్‌బాబు పాల్గొన్నారు.


పశువులను అక్రమంగా తరలిస్తే చర్యలు

కోదాడరూరల్ : పశువులను అక్రమంగా కబేళాలకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ ఇన్‌చార్జ్ డీఎస్పీ మట్టయ్య వ్యాపారులను హెచ్చరించారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పశువుల అక్రమ వ్యాపారంలో ఎంతటివారున్నా వదిలేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్, కోదాడ మార్కెట్ కార్యదర్శి రాహుల్, పట్టణ సీఐ రాము, పశువైద్యాధికారి డాక్టర్ పెంటయ్య పాల్గొన్నారు.

అవినీతి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నాగారం : తుంగతుర్తి నియోజకవర్గంలో చెక్ డ్యాంల నిర్మాణంలో అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు విజయరామరాజు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2020, 2021లో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం సదర్శాపురంలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు గతేడాది కురిసిన వర్షాలకు ఆనవాలు లేకుండా పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చిప్పలపల్లి నాగార్జున, ఉపాధ్యక్షుడు పేరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు కోరారు. గురువారం తాటిపాములలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. 17 శాతం లోపు తేమ ఉండే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్, సీసీ ఇద్దయ్య, వీఓఏ మల్లేష్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం నుంచి సంగెం మీదుగా నూతనకల్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. తిమ్మాపురం నుంచి నూతనకల్ వరకు 22 కిలోమీటర్ల రహదారిని విస్తరించి కల్వర్టులను నిర్మించనున్నారు. రూ.32 కోట్లతో ఈ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం జేసీబీలతో రోడ్డుకు రెండు వైపుల ఉన్న కంపచెట్లను తొలగిస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులను ముమ్మరం చేయనున్నట్లు పీఆర్ డీఈ బాబూరావు తెలిపారు.

ఉద్యమాలకు తీరని లోటు

భానుపురి : నిమ్మ పిచ్చమ్మ మృతి వ్యవసాయ కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన నిమ్మ పిచ్చమ్మ సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన అనేక కూలి, భూమి పోరాటాల్లో పిచ్చమ్మ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. మోతే మండలం నామవరానికి చెందిన పిచ్చమ్మ 20 ఏళ్లుగా సూర్యాపేటలో నివసిస్తూ మహిళలు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్షం, నరేష్, గంగరాజు, నాగయ్య, రవి, వెంకన్న, కృష్ణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ట్యాపింగ్ టెస్ట్

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరు గ్రామంలో గీత కార్మికులకు సభ్యత్వాల కోసం తుంగతుర్తి ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం ట్యాపింగ్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షలు పూర్తయ్యాక సభ్యత్వాలు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ ఎ.రజిత, ఎస్ఐ జయప్రకాష్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, దేశగాని పాపయ్యగౌడ్, దేశగాని వెంకన్న, లింగాల సోమయ్య, బిక్కి లక్ష్మయ్య, ఎక్సైజ్ సిబ్బంది బాలాజీ, కొండల్, గీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


గీత కార్మికులకు ట్యాపింగ్ టెస్ట్ నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు